విజయవాడ రైలుస్టేషన్‌లో- రాత్రి ఎనిమిది గంటల వేళ-

అయిదో నెంబరు ప్లాట్‌పారం మీద మద్రాసు మెయిలు నిలబడి వుంది- జనం హడావుడి మామూలే

ఫస్టు క్లాసు కంపార్టుమెంటులో- రెండు బర్తులున్న కూపేలోకి ఒక ఎర్రచీర అమ్మాయి ఎక్కింది

పనసతొన రంగులో వున్న ఆ అమ్మాయి ఎర్రచీరలో మరింత మెరిసి పోతోంది ప్లాట్‌ఫారం మీద అటూ యిటూ తిరిగే జనంలో చాలా మంది ఆ అమ్మాయినే చూస్తున్నారు

ఒంటరిగా వచ్చిన ఆ అమ్మాయి- తన బెర్తుమీద సూట్‌కేసు పెడుతూ- హమ్మయ్య! బ్రతికిపోయాను అంది

ఏమిటా అని ఆ అమ్మాయికేసి చూసింది అదే కూపేలో వున్న మరో నలభయ్యేళ్ళ మహిళామణి

ఎంతేదండి ఈ కూపేలో మరో మగాయన వుంటే కష్టం కదా! మిమ్మల్ని చూశాకే నా ప్రాణాలు లేచి వచ్చాయి!

ఎందాకా వెళ్తున్నారు?

మద్రాసు

అయితే కష్టమే! నేను తెనాలి స్టేషన్‌లో దిగిపోతాను

అయ్యో అలాగా! మీరు మద్రాసుదాకా తోడుగా వుంటారని అనుకున్నాను

ఇంతకీ మీపేరు?

అరుందతి - అని చెప్పింది ఎర్రచీర అమ్మాయి

అంతలోనే రైలు బయలుదేరడం తెనాలిస్టేషన్ రావడం కూడా జరిగిపోయింది

వస్తానండి అంటూ ఆ మహిళామణి సామానుతో సహా గబగబా దిగి వెళ్ళిపోయింది

అరుందతి బిక్కు బిక్కుమంటూ తన బెర్తులోకి మగవాళ్ళు రాకూడదని దేవుణ్ణి కోరుకుంటోంది

# పడుచుదనం రైలుబండి...

— గీతా సుబ్బారావ్



అంతలోనే పోర్టరు ఒక పెట్టి దిండూ దుప్పటి మంచినీళ్ళ సీసా కొన్ని ఇంగ్లీషు పుస్తకాలు తెచ్చి పైబెర్తులో పెట్టాడు

ఎవరు ఎక్కుతున్నారా అని అరుంధతి ఎదురు చూస్తూ వుండగా–

ఓ పువ్వుల లుంగీ సిల్కు చొక్కా నోట్లో కిళ్ళీ చేతిలో సిగరెట్ పాకెట్టు చేతికి బంగారు వాచీ వేళ్ళకి రాళ్ళ ఉంగరాలు దిట్టంగా వున్న ఓ నలభైదాటిన మగవాడు లోపలికి వచ్చాడు

సారీ ఇదితప్ప యింకెక్కడా ఖాళీలేదు! మీరు ఏమీ అనుకోకండి – అంటూ బెర్తుకు చివర్న కూర్చుని సిగరెట్ వెలిగించుకున్నాడు

అరుంధతి డల్లుగా ముఖం పెట్టేసింది అతను మాత్రం లక్ష రూపాయలు లాటరి వచ్చినంత ఆనందంగా ముఖంపెట్టి ఆమెని కన్నార్పకుండా చూస్తున్నాడు

దిండు చుట్టలో నుంచి రెండు మామిడిపళ్ళు తీసి తింటారా? అని ఒకటి అరుంధతికి ఇవ్వబోయాడు

వద్దండి! నాకు సయించదు అన్నది అరుందతి

అరుందతి వంక చూస్తూ అతగాడు చిన్నరసం మామిడిపండును జుర్రుకుంటున్నాడు అది చూసిన అరుంధతికి వళ్ళంతా కంపరంగా వుంది ముఖం కిటికీ వైపు తిప్పుకుంది– రైలు కదిలింది

– ఈ మధ్య దొంగతనాలు మరీ ఎక్కువగా వున్నాయి తలుపు వేస్తాను! ఏమీ అనుకోకండి అంటూ– తలుపు వేసి గడియ వేశాడు

అరుంధతి గుండె జల్లుమంది

ఆ దున్న మెల్లగా పైబెర్తు మీదికి ఎక్కింది– మళ్ళీ సిగరెట్ వాసన

–మీకు నిద్రవస్తే పడుకోండి! లైటు తీయమంటారా?– అని అడిగాడు

వద్దు అంది అరుందతి

అరుందతి ఏదో ఆలోచిస్తోంది నిద్ర రావడం లేదు! చాలాసేపు అలా ఆలోచిస్తూనే వుంది

కొందరి జీవితాలు ఎందుకిలా అయిపోతాయి? కర్మ కర్మఫలం అని పెద్దలు చెప్పేమాటలో నిజం వుందంటారా?

తన కర్మ ఎందుకిలా కాలిపోయింది

ఆ రోజున అందరూ వద్దంటున్నా తానెందుకు పెళ్ళి చేసుకుంది?

ఏమో ఆ రోజున ఎందుకలా తొందరపడిందో అరుందతికి అర్థం కాలేదు

అరుందతి ఓ ప్రయివేటు కంపెనీలో స్టెనోగా పని చేస్తూ వుండేది

ఆ ఆఫీసులో మేనేజరుగా పని చేస్తున్న లక్ష్మణరావు అందగాడేం కాదు! పైగా నల్లగా వుంటాడు కానీ మంచి మాటకారి! అతని మాటలు వింటే ఎవరైనా ఇట్టే బుట్టలో పడిపోతారు!

అరుందతి అంత తొందరగా పడకపోయినా ఆరు నెలలో అతని బుట్టలో కాదు అతని వొడిలో పడిపోయింది! అతనే దైవంగా నమ్మింది గుళ్ళోకి వెళ్ళి దేవుడి సమక్షంలో తాళికట్టించుకుంది! కొన్నాళ్ళు కాపురం చేసింది

తర్వాత అతగాడి నిజస్వరూపం తెలుసుకుంది! భోరున ఏడ్చింది!! కానీ ఆ ఏడుపువల్ల ప్రయోజనం ఏముంటుంది? అప్పటికే అరుంధతికి మూడో నెల

– అవును నాకు పెళ్ళి అయింది! పిల్లలున్నారు! నా భార్య సుస్తీ మనిషి! నువ్వు నామీద మోజుపడ్డావు! పెళ్ళి చేసుకుంటా నన్నావ్! సరే అన్నాను! ఇందులో నా తప్పేముంది? నీకు ఇష్టమయితే వుండు లేకపోతే ఫో!!– అన్నాడు లక్ష్మణరావు

ఛీ– అని పదిమందిలో ఆఫీసులోనే లక్ష్మణరావు చెంప పగలగొట్టింది– ఉద్యోగానికి రాజీనామా ఇచ్చింది

– నువ్వెందుకమ్మా రాజీనామా చెయ్యడం? ఆ దుర్మార్గుడిని డిస్మిస్ చెయ్యమంటే క్షణంలో చేసి పంపేస్తాను! అన్నాడు ప్రొప్రయిటర్

–వద్దండి! ఏ జన్మలో చేసిన పాపానికో ఈ శిక్ష అనుభవిస్తున్నాను! ఆ దుర్మార్గుడి ఉద్యోగం పోగొట్టి అతగాడి పెళ్ళాం పిల్లలకు తిండి లేకుండా చేసిన పాపం నాకు చుట్టుకుంటుంది! నామీద ఈ మాత్రం అభిమానం చూపినందుకు ధన్యవాదాలు అని చెప్పి అరుందతి ఆ వూరే వదిలి వెళ్ళిపోయింది పదహారేళ్ల క్రిందటి సంగతి ఇది! కానీ నిన్ననో మొన్ననో జరిగినట్టు ఉంటుంది అరుంధతికి! ఆనాడు జరిగిన అన్యాయానికి పాపానికి గుర్తుగా పదహారేళ్ళ పద్మిని మద్రాసులో మెడిసన్ రెండో సంవత్సరం చదువుకుంటోంది

తనకి జరిగిన అన్యాయం పద్మినికి జరగకూడదు! అదే అరుంధతి కోరిక!! అందుకే .. గుట్టుగా గుంటూరులో స్టెనోగా పని చేస్తోంది! మద్రాసులో కూతుర్ని చదివిస్తోంది

పద్మిని అర్జంటుగా డబ్బులు కావాలని రాసింది అందుకే మద్రాసు వెళ్తోంది అరుంధతి!

ఇవన్నీ ఆలోచిస్తూ ఆదమరిచి నిద్ర పోయింది అరుందతి

నిద్దట్లో వళ్ళంతా బరువెక్కింది! తనమీద ఏదో బియ్యం బస్తా పడ్డట్టు అయింది గబాలున కళ్ళు తెరిచింది ఎవరో కదలకుండా పట్టుకున్నారు

లైటు లేదు! నీలం దీపం వెలుగుతోంది పై బెర్తుమీద వున్న దున్నపోతు కింద బెర్తుమీద తనమీద పడ్డాడు

కాస్సేపు పెనుగు లాడింది! మెయిలు చాలా వేగంగా వెళ్తోంది! తను అరిచినా ఎవరికి వినపడదు! తను లేచి తలుపు తీయడం అన్నది జరిగేపనికాదు అరుంధతిని అంత బలంగా పట్టుకొన్నాడు వాడు

చీర జాకెట్టు చింపించుకోడం తప్ప కాదని తప్పించుకోగల శక్తి అవకాశం లేవు

అరుంధతి లొంగి పోయింది! ఆ దున్నపోతు చేతిలో నలిగి పోయింది!! ఎంతసేపు నలిగి పోయిందో తనకే తెలీదు! ఏం జరుగుతోందో తెలియనంత నీరసంగా తెలివి తప్పినట్టు అయిపోయింది

ఆమెకి తెలివివచ్చి చూసేసరికి దున్నపోతు పైబెర్తుమీద కూర్చొని సిగరెట్టు కాలుస్తోంది

లేచి చీర జాకెట్ సర్దుకొని నిలబడింది

మెడలో పసుపుతాడు సూత్రాలు తెగి కింద వున్నాయి

గభాలున తీసి కళ్ళకు అద్దుకోబోయి ఛీ అని మనసులోనే అనుకొని ముడివేసి మెడలో వేసుకుంది

రుద్రకాళిలాగా పైకి చూసింది– ఆ చూపులకి దున్నపోతు కంగారుపడి ధామని కిందకు దూకింది!

సారీ నన్ను క్షమించండి! అన్నాడు

అరుంధతి మాట్లాడలేదు

–మీ అందం నన్ను ఇలా పిచ్చివాణ్ని చేసింది! నేను మీ కాళ్ళు పట్టుకుని క్షమాపణ చెప్పుకుంటాను అన్నాడు వాడు

కావలసింది దొరికింది! చెయ్యవలసింది చేశాడు! పైగా కాళ్ళు పట్టుకుంటాడుట

–నీ మనీపర్సు ఇలా యివ్వు అంది అరుంధతి

దున్నపోతు మాట్లాడకుండా మనీపర్సు తీసి యిచ్చాడు–

అరుంధతి పర్సులోనుంచి వందలు తీసింది– లెక్కపెడుతోంది!

దున్నపోతు కంగారుగా చూశాడు

–ఇదిగో నీ పర్సు! మూడు వేలు తీసుకున్నాను అని అరుంధతి మూడువేలూ జాకెట్లో పెట్టుకుంది!

–మూడు వేలా?

–ఏం తక్కువ తీసుకున్నానా?

దున్నపోతు దూరంగా జరిగి అంది:

–నీ అందానికి ముప్పయి రూపాయలు చాలవా?

–షటప్! నా అందానికి పిచ్చివాణ్ని అయిపోయానని నువ్వేగా చెప్పావ్?

–ఇదా నీ వ్యాపారం?

–ఏం నీ భార్యనీ ఈ వ్యాపారంలో దింపుతావా?

–నోర్ముయ్!

–ఏం అంత కోపం? పరాయి ఆడదాని మీద నువ్వు చెయ్యి వెయ్యవచ్చు! నీ భార్యమీద మరో మగాడు చెయ్యి వెయ్యకూడదా?

# ధర్మపథం



## స్వధర్మాచరణ

కౌరవులతో యుద్ధం చేయుటకు సంసిద్ధుడై రణరంగానికి వచ్చిన అర్జునుడు ఎదుట శత్రుపక్షంలో తన బంధుమిత్రులను, గురువులను చూచి, యుద్ధ విముఖుడు కాగా, బగవానుడు శ్రీకృష్ణుడు స్వధర్మాన్ని అందరూ నిర్వహించాలనీ, క్షత్రియులకు ధర్మమైన యుద్ధానికి విముఖత్వం వహించి అపకీర్తికి పాలు కావద్దనీ హెచ్చరించాడు ఈ విషయం అందరూ ఎరిగినదే! దీనిని పురస్కరించుకొని కొందరు తమ కులధర్మాలను పాటించడం మాత్రం చాలునని తృప్తి పడుతూ ఉంటారు కాని స్వదర్మమంటే తమ వర్ణానికి చెందిన ధర్మం మాత్రమే కాదనీ, ప్రజానీకానికి అంతకూ సంబంధించినదనీ గ్రహించాలి స్వదర్మమంటే తాను అనుసరించవలసిన ధర్మం మానవుడుగా పుట్టినందుకు తోటి మానవులకు సహకరించడం ప్రతీవానికీ ధర్మం విశ్వమానవ సౌబ్రాత్రం, సర్వప్రజాసుఖ సంపాదన ప్రయత్నం ఈ దర్మంలో నిప్రదానాంశాలు లోకాః సమస్తాః సుఖినో బవంతు (జనులందరూ సుఖులై ఉందురు గాక!) అనే ఉదారాశయంతో ప్రయత్నించాలి అంతేకాని, మనం సుఖంగా వుంటే చాలు తక్కిన వాళ్లు ఎలా పోతే మనకేమి? అనే సంకుచిత భావం ఉండకూడదు

మత ప్రవక్తలందరూ చెప్పినదిదే! ఏ మతం కూడా దీనికి వ్యతిరేకంగా చెప్పి ఉండలేదు బుద్ధబగవానుడు ప్రజానీకాన్ని దుఃఖం నుండి విముక్తులను చేయుటకు తాను సౌఖ్యాలకు నిలయమైన సామ్రాజ్యాన్నే విడిచి పెట్టాడని మనకు తెలుసు

పూర్వకాలంలో మహర్షులు నిష్కాములై అడవులలో తపస్సు చేసుకుంటున్నా ప్రజాక్షేమాన్ని విస్మరించలేదు ప్రజా పరిపాలన ఎలా చెయ్యాలో వారు రాజులకు సలహాలిస్తూ ఉండేవారు అప్పటి రాజులు ఆ మహర్షుల సలహాలను అనుసరించే ప్రజలను పాలించేవారు లోకహితం కొరకు తమ తపస్సును దారపోయడానికి మహర్షులు వెనుదీసేవారు కారు

ఇలాటి ధర్మాచరణకు అనేక మార్గాలున్నవి తాము స్వయంగా స్థాపించలేకపోయినా, ఉదారులైన త్యాగమూర్తులు స్థాపించిన ప్రజాహిత సంస్థలలో నిస్స్వార్థంగా పని చేయడం కూడా ఒక స్వధర్మమే స్వసుఖాన్ని అభిలషించకుండా ఇతరులను కష్టాలలో ఆదుకోవడం, శ్రమదానం చేసి ప్రజాహిత కార్యాలలో పాల్గొనడం మున్నగునవి స్వదర్మాలలో చేరుతాయి స్వార్థరహితమైనది సరియైన స్వదర్మ మవుతుంది

—బులుసు వేంకటరమణయ్య

# పడుచుదనం రైలు బండి....

—మాట్లాడకు! పళ్లు రాల్తాయి! మర్యాదగా డబ్బులు ఇస్తావా? చెయిన్‌లాగి పోలీసుల్ని పిలవమంటావా?

—చెయిన్ లాగి పోలీసుల్ని పిలువు!

—నేనెవర్నో తెలుసా? గవర్నమెంటు ఆఫీసర్ని

—అయితే ఏమిటి? మగాడివి కావా? రేప్ చెయ్యడం చేతకాని వాడివా? నువ్వు పోలీసుల్ని పిలువు! నీమీద రేప్ కేసు పెట్టిస్తాను

—అంతకు తెగించావన్నమాట

—నువ్వు చేసింది అదేగా!

—ఆ తర్వాత నీ బ్రతుకేమిటి? నీ మొగుడు నిన్ను ఏలుకుంటాడా?

— అలా బెదిరిస్తున్నావా? ఆ బెదిరింపులు నా దగ్గర సాగవ్! మొగుడు సంసారం అవన్నీ ఎప్పుడో పోయాయి కానీ కాస్త తప్పుకో చెయిన్ లాగి నేనే పోలీసుల్ని ఎలుస్తాను!

— ఆగు! ఇదంతా నీకు మామూలే అన్నమాట

— అదంతా నీకు అనవసరం! నువ్వు మర్యాదగా కూర్చున్నావా కూర్చో! లేదా పోలీసు రిపోర్టు ఇవ్వు!" రేపిపాటికి పేపర్లో నీపేరు ఎల్లుండి నీ గవర్నమెంటు ఉద్యోగానికి ఋణం తీరిపోతాయి! ఏం చెయిన్? చెయిన్ లాగమంటావా?

—ఛీ! నా ఖర్మకాలి ఈ పెట్టెలో ఎక్కాను! అని విసుక్కున్నాడు దున్నపోతు

— నా ఖర్మ ఇలా కాలడానికి కారణం నీలాంటి దున్నపోతే! అని తనలో తను అనుకుంటూ అరుంధతి తన సామానంతా సర్దుకుంది

ఈ మూడు వేలూ కూతురికి ఇచ్చేస్తే రెండు నెలలవరకూ తను మళ్ళీ ఇలాంటి బాధపడనక్కర్లేదు అని అనుకుంది— మూడేళ్ళుగా పడుతున్న బాధ! దాదాపు అలవాటై పోయిన బాధ!!

ప్లాట్‌ఫారం మీద రైలు ఆగిందో లేదో దున్నపోతు పోర్టర్‌ని పిలిచి సామాను తీసుకొని గబగబా వెళ్ళి పోయాడు! తిరిగి కూడా చూడలేదు

అరుంధతి తన పెట్టె తీసుకొని మెల్లగా దిగింది!

కాళ్ళు లాగుతున్నాయి

కళ్ళు తిరుగుతున్నాయి

తాను ఏం పాపం చేసింది

తన జీవితం ఎందుకిలా అయిపోయింది?—

ఆలోచిస్తూనే నడుస్తోంది!

మగాళ్ళంతా దున్నపోతుల్లా కనిపించారు ఆమె కళ్ళకి!!!

చీరకొంగుతో కళ్ళు తుడుచుకుంది

గబగబా ముందుకి నడిచింది □

ఎప్పుడయినా రైలులో అరుంధతి కనిపిస్తే జాలిపడండి! సహాయం చెయ్యండి కానీ మీరు కూడా దున్నపోతుగా మారకండి!! [illegible]

—గీతా సుబ్బారావ్